
నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు.
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే,
నీ మొదటి గెలుపు అదృష్టం
కొద్దీ వచ్చింది
అని చెప్పడానికి చాల మంది
ఎదురుచూస్తూ ఉంటారు.
- A.P.J. అబ్దుల్ కలాం



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

email : lakshyam2013@gmail.com

ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా




మిత్రులందరికి
శుభోదయం!!
లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని,
లక్ష్య సాధనలో సైతం చూపించాలి,
విజయ రహస్యమంతా అదే.
-స్వామీ వివేకానందుడు



ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010



Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 173 గురువారం 31-07-2025 పేజీలు : 8 వెల :3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తున్నాం



- అట్రాసిటీ కేసుల విషయమంలో అధికారులు నిర్లిప్తంగా ఉండకూడదు
- బాధితుల పక్షాన పోలీసులు నిలబడి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్

2లో

## విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ



- ఫలించిన సీఎం చంద్రబాబు కృషి
- హజ్ యాత్రికులు వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు
- చంద్రబాబు, ఫరూక్, కేంద్ర మైనారిటీ శాఖకు ధన్యవాదాలు
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ హజ్ కమిటీ సభ్యులు

## నెల్లురులో నేడు వైఎస్ జగన్ పర్యటన



**అమరావతి, జూలై 30 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ నేడు నెల్లూరులో పర్యటించనున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ ద్వారా కలిసిన అనంతరం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో నివాసంలో వైయస్ జగన్ మాట్లాడనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నెల్లూరు చేరుకుంటారు. అక్కడ జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ ద్వారా కలిసి, అనంతరం కాకాణి కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. అక్కడినుంచి నెల్లూరు సుజాతమ్మ కాలనీకి చేరుకుని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో ఆయన, కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. అనంతరం అక్కడి నుంచి తిరిగి తాడేపల్లికి వైఎస్ జగన్ పయనమవుతారు.

# ఏపీకి పెట్టుబడులతో రండి...!

- సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు...!
- రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న ప్రాంతాల వారీగా వివరించిన సీఎం
- ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆహ్వానం
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక వేత్తలు
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు



**సింగపూర్, జులై 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని.. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్టంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు.

అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్**

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో

మిగతా 2లో





## సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి బిజీబిజీ

- సింగపూర్ పర్యటనలో నాలుగో రోజున వరుస భేటీలు నిర్వహిస్తోన్న సీఎం చంద్రబాబు
- కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయిన ఏపీ సీఎం
- రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చ.
- అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో వివరించిన సీఎం చంద్రబాబు.
- తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని చెప్పిన కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు.
- వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చలు

**రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత.**

- పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో

మిగతా 2లో

## ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

- ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు



2

## సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

- మలేషియాలో రెండు రోజుల పర్యటనకు వెళ్లనున్న మంత్రి
- ఆగస్ట్ 1,2 తేదీల్లో పుత్రజయ, కౌలాలంపూర్‌లో పర్యటన
- అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేస్తున్న నారాయణ
- రాజధానిలో మౌళిక వసతులు, నిర్మాణం, భవనాలు, భారీ కన్వెన్షన్ సెంటర్ల కు సంబంధించి అంశాలపై అధ్యయనం



**సింగపూర్, జూలై 30 :** సింగపూర్‌లో రాష్ట్ర మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సింగపూర్ పర్యటనకు మంత్రి నారాయణ వెళ్లారు. అయితే సీఎం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని తిరిగి ఏపీకి బయలుదేరగా...మంత్రి నారాయణ మాత్రం అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసేందుకు సింగపూర్ లోనే ఉన్నారు.బుధవారం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలను అధ్యయనం చేసారు. సింగపూర్‌లో ఉన్న ఎస్ జె సంస్థ (సుర్బానా జురాంగ్) కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు. పట్టణ మౌలిక వసతుల కల్పనకు సంబంధించి డిజైన్ల రూపకల్పనలో ఎస్‌జే సంస్థకు దశాబ్దాల అనుభవం ఉంది. అమరావతిలో సూక్ష్మ స్థాయిలో పచ్చదనం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎస్‌జే సంస్థ ప్రతినిధులతో మంత్రి నారాయణ చర్చించారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం పచ్చదనం పెంపునకు సంబంధించి గతంలో సింగపూర్ స్థూల ప్రణాళిక

మిగతా 2లో



## నింగికెగసిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 16

**శ్రీహరికోట, జూలై 30 (లక్ష్యం ప్రతినిధి) :** కాసేపట్లో జీఎస్ఎల్‌వీ -ఎఫ్16 ప్రయోగం.. నైసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లనున్న జీఎస్ఎల్‌వీ-ఎఫ్16. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ రెండో ప్రయోగ వేదిక నుంచి ప్రయోగం.. 18.59 నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి జీఎస్ఎల్‌వీ ప్రయాణించనుంది. 747 కి.మీ. ఎత్తులో విడిపోనున్న 2,392 కిలోల బరువున్న నైసార్ ఉపగ్రహం. సింథటిక్ ఎపెర్చర్ (నైసార్)

మిగతా 2లో

## సింగపూపూర్ పర్యటన ముగించుకొని ఏపీకి చంద్రబాబు

2లో



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 31 జూలై 2025

# ఏపీకి పెట్టుబడులతో రండి...!







డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-%వీదీజ% మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు.

లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఏరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లు**

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు.

ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు.

దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది.

గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్







**సింగపూర్, జూలై 30 :** పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

**నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు**

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా**

మొత్తంపర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్‌తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృం దానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన






ఇచ్చింది. అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మిస్తుంది ప్రభుత్వం. అమరావతిలో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న రోడ్లు, భవనాలు, ఎల్పీఎస్ లే అవుట్‌లు, పార్కుల్లో గ్రీనరీ ఏ విధంగా ఉండాలనేదానిపై ఎస్ జె సంస్థ ప్రతినిధులు పలు ప్రణాళికలను మంత్రి నారాయణ ముందుంచారు.ఇక బుధవారం మధ్యాహ్నం సింగపూర్ లోని మెరీనా శాండ్స్ బే వద్ద ఉన్న శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు. ఈ కన్వెన్షన్ సెంటర్ సింగపూర్ లోనే అతిపెద్దది. సుమారు 45 వేల సీటింగ్ తో పలు మీటింగ్ హాల్స్ ఈ కన్వెన్షన్ సెంటర్ లో ఉన్నాయి. ఇదే కన్వెన్షన్ సెంటర్ లో 11 వేల సీటింగ్ ఉన్న బాల్ రూం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది. కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం, ఉపయోగించిన సాంకేతికత గురించి మంత్రి నారాయణకు సింగపూర్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే అమరావతిలో నాలుగు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సింగపూర్ శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంలో ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీని అమరావతిలో పలు నిర్మాణాల్లో ఉపయపడుతుందని మంత్రి నారాయణ భావిస్తున్నారు.

రేపు, ఎల్లుండి కూడా సింగపూర్ లో పలు ప్రాంతాలను మంత్రి నారాయణ సందర్శించనున్నారు. ఎల్లుండి సింగపూర్ నుంచి బయలుదేరి మలేషియా కు వెళ్లనున్నారు. మలేషియా ఆర్థిక రాజధాని పుత్రజయతో పాటు కౌలాలంపూర్ లో పలు ప్రాంతాల్లో అధ్యయనం తర్వాత ఆగష్టు రెండో తేదీ రాత్రికి ఏపీకి రానున్నారు మంత్రి నారాయణ.

# సింగపూపూర్ పర్యటన ముగించుకొని ఏపీకి చంద్రబాబు







**సింగపూర్, జూలై 30 :** సింగపూర్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బయల్దేరారు. నాలుగు రోజుల పాటు 26 సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గోన్న ముఖ్యమంత్రి.. పర్యటన ముగించుకుని ఏపీకి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు.

ఘనంగా వీడ్కోలు పలి కారు. సీఎం ఏపీకి బయల్దేరుతున్నారని తెలిసి ఆయన బసచేసిన హోటల్ కు సింగపూర్ లోని తెలుగు ప్రజలు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేయడంతో హోటల్ ప్రాంతం మారు మ్రోగింది. తనపై అభిమానాన్ని చూపిస్తున్న సింగపూర్ లోని తెలుగు ప్రజలకు అభివాదం చేస్తూ... ఒక్కొక్కరినీ పలకరిస్తూ.. వారితో సెల్ఫీ తీసుకుంటూ... ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ లోని తెలుగు ప్రజల ఆత్మీయ స్వాగతం, ప్రేమాభిమానాలు మరువలేనని ఆయన వ్యాఖ్యానించారు. సింగపూర్ నుంచి రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ కు చేరుకోనున్న ముఖ్యమంత్రి.. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే విజయవాడ బయల్దేరి రానున్న సీఎం చంద్రబాబు.. రాత్రి 11.30 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకున్నారు.

ముఖ్యమంత్రి బాబు బస చేసిన హోటల్ నుండి తిరిగి భారత్ బయల్దేరుతున్నారన్న విషయం తెలిసిన హోటల్ సిబ్బంది బయటకు వచ్చి.. చంద్రబాబుతో గ్రూప్ ఫోటో తీసుకోవడంతో పాటు.. ఆటోగ్రాఫ్‌లు తీసుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన చివరి రోజు పర్యటనలో ఆసక్తికరమైన అంశం.

# సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి బిజీబిజీ.

పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో సమాలోచనలు.

- వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చర్చ.
- ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు వివరించిన ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్.
- గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేష్ ఖన్నాతో సీఎం చర్చలు.
- వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపిన దినేష్ ఖన్నా.
- ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేష్ ఖన్నా హామీ.

# దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తున్నాం

**అమరావతి, జూలై 30 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. విజయవాడలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు.

కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్ గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అప్లై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయన్నారు.

# విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ

**విజయవాడ, జూలై 30 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** గన్నవరం విమానాశ్రయ ఎంబార్కేషన్ పాయింట్ ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాసిన లేఖ కు స్పందిస్తూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విజయవాడను హజ్ ఎంబార్కేషన్ పాయింట్ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు ఏపీ హజ్ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడను తిరిగి ఎంబార్కేషన్ పాయింట్ గా చేర్చడం ముస్లిం యాత్రికుల కు పెద్ద ఊరట అని తెలిపారు. ముస్లిం సోదరులు ఇక పై హజ్ యాత్ర కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మన రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ నిర్ణయంతో మన రాష్ట్రంలోని యాత్రికులకు ప్రయాణ శ్రమ తగ్గుతుందని తెలిపారు. భవిష్యత్తులో విజయవాడ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ కు, ముఖ్యంగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నింగికెగసిన జీఎస్ఎల్వీ-ఎఫ్ 16

ఉపగ్రహాన్ని రూపొందించిన ఇస్రో, నాసా.. నైసార్ ఉపగ్రహ తయారీకి రూ.11,200 కోట్ల వ్యయమైంది. అన్నిరకాల వాతావరణ పరిస్థితుల్లో భూమిని స్కాన్ చేయనున్న నైసార్.. నైసార్ కోసం తొలిసారిగా అధునాతన స్వీప్‌సార్ పరిజ్ఞానం ఉపయోగించనున్నారు.

స్వీప్‌సార్ వల్ల సంబంధిత ప్రాంతాన్ని వేగంగా త్రీడీలో పరిశీలించడం సాధ్యం.. పంటల ఎదుగుదల, మంచు విస్తీర్ణం విశ్లేషించనున్న నైసార్ ఉపగ్రహం. ఉపరితలంపై ఆకృతుల్లో వచ్చే స్వల్ప మార్పులు విశ్లేషించున్న నైసార్.

# డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి

## గ్యాప్-1 ఈసిఆర్ఎఫ్ పనులు 2026 మర్చికి పూర్తి

## పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష



**అమరావతి, జూలై 30 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** పోలవరం ప్రాజెక్ట్ , పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్ కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్-1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్యాప్-2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యం కు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జ్ ల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 31 జూలై 2025

## ప్లాస్టిక్ రహిత బాపట్లగా మున్సిపల్ కమిషనర్ ప్రయాణం



బాపట్ల జూలై 30 ( లక్ష్యం న్యూస్)బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలో ఈరోజు ఉదయం నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను పారిశుద్ధ్య విభాగ అధికారులు కొనసాగించారు. కమిషనర్ స్వయంగా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ,ఫాన్సీ దుకాణాలు మరియు ఇతర వ్యాపార సముదాయాలపై దాడులను ముమ్మరం చేశారు. సుమారు 70 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 7వేల రూపాయల అపరాధ రుసుమును వసూలు చేశారు. ప్రతిరోజు దాడులు చేస్తున్నప్పటికీ ప్రసార సాధనాల ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇకపై అమ్మకాలు చేస్తున్న దుకాణాలను గుర్తించి సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ , సి.హెచ్ కరుణా మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మేకపోతు శ్రీనివాసరెడ్డి.



జులై 30,కారంపూడి, (లక్ష్యం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ మాచర్ల నియోజకవర్గ 16వ మహాసభలు 29 7 2025 తేదీన మాచర్లలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ గారు పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ గారు సహాయ కార్యదర్శి మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుశ్రీనివాస్ రెడ్డి మాచర్ల పట్టణ కార్యదర్శి ఎం బాబురావు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము దుర్గి మండల కార్యదర్శి కాల శివయ్య రెంటచింతల మండల కార్యదర్శి కేతావత రంగనాయకులు కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా మొదలగువారు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గ కార్యదర్శిగా మేకపోతు శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మాచర్ల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి మేకపోతు శ్రీనివాసరెడ్డికి కారంపూడి మండల కమిటీ తరపున విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాము. అభినందనలు తెలియజేసిన వారిలో కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి సీనియర్ సిపిఐ నాయకులు కూరాకుల వెంకట శివయ్య ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు సహాయ కార్యదర్శి జింకల వెంకట కోటేశ్వరరావు షేక్ సుభాని ఏఐటిసి నాయకులు నూనె వెంకటేశ్వర్లు మొదలగువారు ఉన్నారు.

## తంగెడ లో పౌర హక్కుల దినోత్సవం




దాచేపల్లి, జూలై 30(లక్ష్యం ప్రతినిధి). పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని తంగెడ గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది.గ్రామం లోని ఎంపీపీ స్పెషల్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసరావు అంటరానితనము, సాంఘిక దురాచారాలు రూపుమాపి షెడ్యులు తెగలు, షెడ్యూల్డు కులముల వారి హక్కుల పరిరక్షణకై తగు చర్యలు తీసుకొనుటకై ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవముగా పరిగణించటం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రామములో పర్యటించి దళితులు, అగ్ర వర్ణముల వారితో సమావేశము నిర్వహించి వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వ నిబంధనలను గురించి ప్రజలకు తెలియపరచుటకై గ్రామంలో సమావేశము ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.సాంఘీక దురాచారములు అంటరానితనము రూపు మాపుటకై నిర్దేశించబడిన చట్ట నిబంధనలను గురించి దళితులు ,అగ్రవర్ణముల వారికి అవగాహన కల్పించటం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, నాయకులు చింతపల్లి హాసన్ అహ్మద్, ఆర్ ఐ శరత్, రెవిన్యూ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో అవగాహనా సదస్సు

బాపట్ల జూలై 30 ( లక్ష్యం న్యూస్)వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక విద్యా విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత భద్రత మరియు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ప్రధానంగా తెలియజేసిన అంశాలు: విద్యార్థులకు వ్యక్తిగత హద్దుల గురించి, మరియు అనుచిత ప్రవర్తనను ఎలా గుర్తించాలో వివరించారు. అవసరమైన సమయంలో ఎవరిచేత సహాయం పొందాలో కూడా వివరించారు.బాల్యవయసు పిల్లలపై లైంగిక నేరాల నివారణ చట్టం (%ఖాజుూాాఞ%) గురించి ప్రాథమిక సమాచారం ఇచ్చారు. ఈ చట్టం విద్యార్థుల హక్కులను ఎలా రక్షిస్తుందో వివరించారు. మహిళల కోసం రూపొందించిన శక్తి



యాప్ ను ఎలా ఉపయోగించాలో వివరించారు. అత్యవసర సమయంలో దీని ఉపయోగం ఎంతో కీలకమని వివరించబడింది.

అత్యవసర పరిస్థితులలో %-% డయల్ 112:లిలి ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా 112 నంబరుకు కాల్ చేయాలి అనే సూచనలు ఇవ్వబడ్డాయి. వినికిడి, మాట్లాడే లోపమున్న విద్యార్థుల కోసం ప్రత్యేక సంకేత భాష మరియు దృశ్య పాఠాలు ఉపయోగించబడ్డాయి.వికలాంగులైన విద్యార్థులు, పిల్లలందరికీ భద్రత కల్పించడం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

## లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వెనుకబడిన అధికారులకు, సిబ్బంది మెమోలు జారీ చేయాలి

### గృహ నిర్మాణ సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి జూలై 30 : వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2026 మార్చి నాటికి అన్ని ఇళ్లూ పూర్తి కావాలని నిర్దేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం హౌసింగ్, స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై లేఅవుట్ వారీగా సమీక్షించారు. లక్ష్యాలపై దృష్టి సారించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఇళ్ల నిర్మాణాల పనులు చేయించాలని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో విఫలమైన అధికారులు, సిబ్బందికీ మెమోలు జారీ చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలని, లబ్ధిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని




చెప్పారు.విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. ఫేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలని చెప్పారు. వీజే పాలెం, మామిడిపాలెం లేఅవుట్లలో స్థానికుల నుంచి ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్చార్జి అధికారులు, ప్రత్యేక అధికారులు, వర్చ్యువల్ గా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలు లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బాపట్ల జూలై 30 ( లక్ష్యం న్యూస్) బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీ ఎస్ డబ్ల్యు సి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత స్పష్టం చేశారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆమెకు బాపట్లలో ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ ఎండిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాలలో బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లోని గోదామును ఆమె పరిశీలించారు. చీరాల మార్కెట్ యార్డు గోదాము, కొనుగోలు కేంద్రం, పర్చూరు మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు గోదాము, ఎస్ డబ్ల్యు సి గోదాములను ఆమె పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు, గోదాములలో నిల్వ చేసిన



పొగాకును ఆమె పరిశీలించారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్లాక్ బర్లీ పొగాకును భద్రంగా నిల్వ చేయాలని ఎండి సునీత తెలిపారు. రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసే సమయంలో అధికారులు తేమ శాతాన్ని కచ్చితంగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును ఎప్పటికప్పుడు గోదాములలో భద్రపరచాలన్నారు. గోదాముల నిల్వ సామర్థ్యం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో ఉన్న గోదాములు నిండితే ఇక్కడ ఉన్న పొగాకును పొరుగు జిల్లాలలోని గోదాములకు తరలించాలన్నారు. ముందస్తుగానే గోదాములను ఎంపిక చేసుకుని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.

ఆమె వెంట మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 31 నాటికి 50 శాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

### జీవీఎంసీ కమిషనర్::: కేతన్ గార్గ్

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 30: ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యంగా రెవిన్యూ అధికారులు పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో పాల్గొన్న అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, అన్ని జోన్ ల రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత సమీక్షలో నిర్దేశించిన ఆస్తి పన్నుల వసూళ్ల యొక్క టార్గెట్ ను ఎంతవరకు పూర్తి చేశారని ఆరా తీశారు. విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టిని మెరుగుపరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యంగా రెవెన్యూ అధికారులు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు పనిచేయాలని ఆదేశించారు. గత వారంతో పోల్చుకుంటే కొన్ని జోన్లలో రెవిన్యూ శాతం పెరిగినప్పటికీ మరికొన్ని జోనల్లో మందకొడిగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి రెవిన్యూ ఆఫీసర్లు వారి పరిధిలోని డిమాండ్లకు తగిన విధంగా ఆస్తి పన్ను వసూళ్లను పెంచాలన్నారు. జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి కొత్త, పాత బిల్డింగ్ యొక్క కొలతలు సరి చూడాలని దానితో పాటే తాగునీటి కనెక్షన్




ఉంటే వారి ఆస్తి పన్నుతోపాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది లేనిది పరిశీలించాలని ,ఈ ప్రక్రియ ఆగస్టు 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి వసూళ్లకు చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆస్తిపన్ను యొక్క బకాయిల పై ప్రత్యేక దృష్టి సారించి రూల్ బుక్ ప్రకారం వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కోర్టు కేసులు యొక్క స్టేటస్కో ను స్టడీ చేసి కౌంటర్ ఫైల్ దాఖల చేయాలని అవసరమైతే పైకోర్టుకు వెళ్లాలని ఆదేశించారు. కోర్టులో కేసు ఉందని ఆస్తిపన్ను వసూళ్లకు వెనకాడొద్దని, కోర్టు కేసు యొక్క పూర్వ ఫలాల తోపాటు కోర్టు ఆర్డర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆస్తి పన్ను వసూలు కేంద్రాలను పెంచేందుకు ప్రతి వార్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న ఒక సచివాలయాన్ని ఎంపిక చేసుకొని అక్కడ అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఆస్తి పన్నుల యొక్క వసూలు జీవీఎంసీ కమిషనర్ అకౌంట్ పేరున వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న బిల్ డెస్క్ ను ప్రమోట్ చేసి అందులో నేరుగా జీవీఎంసీ కమిషనర్ ఎకౌంట్లో ఆస్తిపన్ను జీరో సర్వీస్ చార్జీల తో పన్నులు వసూల్ అయ్యేటట్లు అన్ని చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఐటీ విభాగపు అధికారులను ఆదేశించారు.

జీవీఎంసీ పరిధిలో ఉన్న వార్డ్ సచివాలయాలలో కంప్యూటర్లు మరమ్మత్తులకు గురైనందున వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు, అవసరమగు స్టేషనరీ కొనుగోలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఐటీ విభాగపు కార్యనిర్వాహక ఇంజనీరు యు.ఎన్.నర్సింగరావును కమిషనర్ ఆదేశించారు.

అనంతరం ఈ సమీక్షలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి , డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి మెరుగుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని, ఆ దిశగా నిర్దేశించిన ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ ను పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు ,ఇన్స్పెక్టర్లు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు.

## పైథాన్ ప్రోగ్రామింగ్ పై గీతంలో ఎఫ్‌డిపి

మధురవాడ లక్ష్యం ప్రతినిధి జూలై 30 గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ రంగంలో పైథాన్ ప్రోగ్రామింగ్ ప్రయోజనాలు అనే అంశం పై ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ (ఎఫ్‌డిపి) కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఐఐటి గౌహతి లోని ఎలక్ట్రానిక్స్ మరియు ఐసిటి అకాడమి ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్తలు , పరిశోధకులు, పరిశ్రమల నిపుణులు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లుగా పాల్గొన్నారు. ఐఐటి గౌహతి నుంచి ప్రొఫెసర్ ఆర్యభట్ట సాహు, ప్రొఫెసర్ గౌరవ్ త్రివేది, ఐఐటి జబల్‌పూర్ ప్రొఫెసర్ అతుల్‌గుప్తా, ఎన్ఐటి పాట్నా ప్రొఫెసర్ డాక్టర్ భాస్కర్ మండల్ పాల్గొని అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్‌లో ఆటోమేషన్, కృత్రిమ మేధ, సిగ్నల్ ప్రాసెసింగ్, డేటా ఎనలిటిక్స్‌లలో పైథాన్ ప్రోగ్రామింగ్ ప్రాధాన్యతను వారు వివరించారు. పారిశ్రామిక అవసరాలకు అధునాతన ఇంజనీరింగ్ ఆవిష్కరణలకు పైథాన్ కీలకమని వారు తెలిపారు. ఈ ఎఫ్‌డిపి కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్



కె.నాగేంద్రప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ డిజిటల్ యుగంలో నూతన ఆవిష్కరణలకు పైథాన్ ప్రోగ్రామింగ్ ప్రయోజనకరంగా నిలుస్తోందని అధ్యాపకులు నిరంతర అధ్యయనం ద్వారా బోధన పరిశోధనలో ఉత్తమ ఫలితాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.భరణి చంద్ర కుమార్, ఎఫ్‌డిపి కన్వీనర్‌లు డాక్టర్ వి.జ్యోతి, డాక్టర్ కరుణకుమారి, డాక్టర్ ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇంజనీరింగ్ అధ్యాపకులతో పాటు నౌకాదళ అకాడమి బోధన సిబ్బంది హాజరయ్యారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

గురువారం 31 జూలై 2025

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న రెండో వ్యక్తి మృతి....



యడ్లపాడు జూలై 30 (లక్ష్యం న్యూస్):16వ నెంబర్ జాతీయ రహదారి తిమ్మాపురం గ్రామం వద్ద బైపాస్ రోడ్ లోని ఫ్లై ఓవర్ వద్ద ఈనెల 27వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ 27వ తేదీన దొప్పలపూడి హనుమత్ కృష్ణశాస్త్రి అనే వ్యక్తి చనిపోగా, 29వ తేదీన బిరుదు చందు అనే వ్యక్తి చనిపోయినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల నందు శవపంచినామా నిర్వహించి మృతదేహాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. మూడో వ్యక్తి దిలీప్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. కేసు దర్యాప్తు జరుగుతుందని తదుపరి విచారణ కూడా కొనసాగిస్తామని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## కార్డెన్ సెర్చ్ లో కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం..



జులై 30 , నకరికల్లు ( లక్ష్యం న్యూస్)నకరికల్లు మండలంలోని సమస్యాత్మక గ్రామమైన కుంకలకుంటలో బుధవారం తెల్లవారుజామున డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో వందమంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గొడ్డళ్లు, కత్తులు, ఎటువంటి పత్రాలు, ఆధారాలు లేని ద్విచక్ర వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గత ఏడాది వినాయక చవితి సందర్భంగా చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు నిర్వహించామని డి.ఎస్.పి తెలిపారు

## ఐదవ వార్డు శారద నగర్ కాలనీలో సుమారు 40 లక్షలవ్యయంతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ :: మొల్లి హేమలత



మధురవాడ, లక్ష్యం ప్రతినిధి జూలై 30 :: జీవీఎంసీ 5 వ వార్డ్ పరిధి లో గల శారదనగర్ కాలనీ లో సుమారు 40 లక్షల నిధులతో రోడ్లు,కాలువలు మెట్లు మార్గాలకు కార్పొరేటర్ మొల్లి హేమలత ఈరోజు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలు అభివృద్ధికై ప్రత్యేక కార్యచరణ చేపట్టామని ముఖ్యంగా శారదా నగర్, సాయిరాం కాలనీ, శివశక్తి నగర్,అయ్యప్ప నగర్ సర్వే నెంబర్ 27 గల కొండవాలు ప్రాంతాలలో రోడ్లు,కాలువలు,మెట్లు మార్గాలు మరియు వీధిలైట్ల పనులు శరవేగంగా చేపడుతున్నామని, ఇప్పటికే కొండవాలు ప్రాంతాలైన శారదానగర్, సాయిరాంకాలనీ, అయ్యప్ప నగర్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని,కొన్ని ప్రాంతాలలో పైప్ లైన్ పనులు పూర్తి చేశామని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటి పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని, తొందరలోనే వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్ధానిక భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టడం జరుగుతుందని దసలవారీగా వార్డులో అన్ని అభివృద్ధి పనులు సకాలంలోనే పూర్తి చేస్తామని ఆమె తెలియజేశారు. అనంతరం కాలనీవాసులు మహిళలు కార్పొరేటర్ మొల్లి హేమలతను సాలువతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి జనసేన వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, దేవర శివ, మన్యాల సోంబాబు, కొండపు రాజు, నల్లాన ఆనందరావు, ముచ్చి రామనాయుడు,సూరిబాబు, రమణ,రాజు,సన్నీ ,రాజు,శివ,నారాయణ,సూరి,సునీల్, సంతోష్,ఆది,ఈశ్వరావు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు

క్రోసూరు లక్ష్యం న్యూస్ జులై 30:: మండలంలోని నాగవరంక్, హసనాబాద్ గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు క్రోసూరు పి.మస్తానమ్మ పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల వివరాలను తెలియజేయడం జరిగింది.కౌలు రైతులు తప్పకుండా కార్డులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని గాని, గ్రామ రెవెన్యూ అధికారిని గాని సంప్రదించి పొందవలెను. కార్యక్రమంలో పాటిబండ్ల హసన్ సుభాని అను కౌలు రైతునకు సాగుదారు హక్కు పత్రము కార్డును అందజేయడం జరిగింది.అన్నదాత సుఖీభవ మరియు పి.ఎం. కిసాన్ నకు సంబంధించి రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవలెను. రైతులు పంటలు వేసిన వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవలెను.

పంటల భీమా పథకం నకు సంబంధించి ప్రత్తి, కంది మరియు మిరప పంటలకు జులై 31వ తేదీ వరకు మరియు వరి పంటకు ఆగస్టు 15 వ తేదీ వరకు గడువుగా ఉన్నందున రైతులు ఈ గడువులోగా ప్రీమియంను CSC%కేంద్రాల ద్వారా చెల్లించవలేను. రైతులకు 100 శాతం సబ్సిడీపై కంది రకం LRG%- 52, మినుము రకం TBG, VBN%-8, సబ్సిడీపై వరి రకం BPT%-5204 లను అందజేయడం జరిగింది. అనంతరం గ్రామంలో సాగులో ఉన్న ప్రత్తి పంటను రైతులతో కలిసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.



సూచనలు :- ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు అయిన పచ్చ దోమ మరియు తామర పురుగులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇవి బెట్ట వాతావరణ పరిస్థితుల్లో అధికంగా పంటను ఆశించి లేత ఆకులు మరియు కాండాల నుంచి రసాన్ని పీల్చడం వల్ల మొక్కలు గిడస బారి సరియైన ఎదుగుదల లేకుండా కనిపిస్తాయి.

వీటి నివారణకు......

లీటర్ నీటికి ఇమిడా క్లోప్రిడ్ 0.4 మి.లీ. (లేదా) ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు (లేదా) థియామోథోక్సమ్ 0.2 గ్రాములు (లేదా) ఎసిఫేట్ 1.5 గ్రాములు (లేదా) మోనో క్రోటోపాస్ 1.6 మి .లీ. (లేదా) ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) డయాఫెన్ తయురాన్ 1.25 గ్రాములు (లేదా) ఫ్లోనికామిడ్ 0.3 గ్రాములు చొప్పున

పై తెలిపిన మందులలో ఏదో ఒక మందును పిచికారి చేయవలెను.

కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామ

# అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణను వేగవంతం చేయండి

### పి జి ఆర్ ఎస్ లో అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్త స్థాయి పెరిగేందుకు కృషి చేయాలన్న జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 30: అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ముందుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 30, 45, 27(యు.ఎల్. సి) లకు లోబడి నిరభ్యంతకర భూముల్లో 2019, 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్సీసీ స్లాబ్ లేదా రేకులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు మీసేవ, గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబరు 31లోగా రెగ్యులరైజ్ చేసుకోవడానికి ఆధారాలతో దరఖాస్తు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు కన్వియన్స్ డీడ్ లను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాటాకు పూరిళ్లకు ఇది వర్తిసుందని. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామని. కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని మరియు 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం





చెల్లించక్కర్లేదని తెలియజేయాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి 151 నుంచి 300 గజాలలోపు ఆక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలని. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని వివరించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందని. 450 గజాలకు మించి ఆక్రమణలలో ఉన్నవారు బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని తెలియజేసి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం(పి జి ఆర్ ఎస్)లలో వచ్చిన అర్జీల పరిష్కారంలో ప్రత్యేకశద్ధవహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అర్జీలను పూర్తిగా పరిశీలించి, అర్ధంచేసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. తహశీల్దార్లు ప్రతిరోజు మొదటిపనిగా తమ కార్యాలయానికి వచ్చిన అర్జీలను పరిశిలించాలని, పిర్యాదుదారునితో నేరుగా మాట్లాడాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. తహశీల్దారు పంపిన రిపోర్టు ఏ స్థాయిలోను వ్యతిరేకించలేని విధంగా వాస్తవాలతో సమాధానం తెలపాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి భూమిని ఖాళీ చేయించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన విఆర్ఓల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీలేఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ అధికారి సందీప్ మాధుర్, జిల్లా రెవిన్యూ అధికారి బి.హెచ్.భవాని శంకర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు సూర్యారావు, మండల రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొలకలూరు లో మెగా శానిటేషన్ డ్రైవ్ మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి జూలై30(లక్ష్యం న్యూస్)వర్షాకాలంలో వ్యాధులు, జ్వరాలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తెనాలి నియోజకవర్గం కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టినట్లు రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక రోజు పూర్తిగా పారిశుధ్య నిర్వహణకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బీసీ కాలనీ లో ప్రతివీధి తిరుగుతూ సైడ్ డ్రైన్ లు పరిశీలించి తక్షణమే పారిశుధ్యం మెరుగుకు అధికారులకు ఆదేశాలు జారీచేసారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటు అప్పటికి అప్పుడే సమస్య పరిష్కారానికి అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.బీసీ కాలనీని రోల్ మోడల్ గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో ఇక్కడ సిసి రోడ్ల నిర్మాణం పూర్తవగా, డ్రైనేజీ నిర్మాణం పూర్తి కాకపోవడం సమస్యగా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా రూపొందించి పంచాయతీరాజ్ శాఖ సహకారంతో నిధులు సమీకరించి, డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని కొలకలూరు వంటి పెద్ద పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ముందు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో చిన్నచిన్న మనస్పర్థలు, సమస్యల కారణంగా కాలవల్లో నీటిపారుదలకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనాసింహ, తహసిల్దార్ కె వి గోపాలకృష్ణ, ఎంపీడీవో అత్తోట దీప్తి ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డీలర్లు రైతులకు నష్టం కలిగిస్తే ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

మాచర్ల : జూలై 30 బుధవారం (లక్ష్యం న్యూస్)మాచర్ల. ఎరువులు పురుగుమందుల అమ్మకాల విషయంలో డీలర్లు అవకతవకలకు పాల్పడి రైతులకు నష్టం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని రైతుల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్టిఫైడ్ ఎరువులు పురుగు మందులను మాత్రమే అమ్మకాలు జరపాల్సిన డీలర్లు, నిబంధనలను అతిక్రమించి నాసిరకమైన ఎరువులను రైతులకు కట్టబెడుతున్నారని, రైతుల నుండి ఫిర్యాదులందుతున్నట్లు ఆయన తెలిపారు. ఎరువులు పురుగుమందుల దుకాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు, లంచాలకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరించడంతో, రైతులకు పంట దిగుబడులు రాక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామంటూ ప్రగల్బాలు పలికే పాలకులు ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఎరువులు పురుగుమందుల అమ్మకాలలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాల్సిన జిల్లా స్థాయి అధికారులు, పట్టణాలకు తనిఖీలకు



వస్తున్నారనే సమాచారం ముందుగానే డీలర్లకు ఎలా అందుతుందో

పట్టణ వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. సర్టిఫైడ్ పురుగుమందులు, ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్ముతుంటే జిల్లా స్థాయి అధికారులు తనిఖీలకు రాగానే డీలర్లు షాపులన్నీ మూకుమ్మడిగా మూసివేస్తున్నారంటే అందులో అర్థమేందో చెప్పాలన్నారు. విత్తనాలు, పురుగుమందుల దుకాణాదారులు అసోసియేషన్లుగా ఏర్పడి వచ్చిన లాభాల్లో కొంత నగదును వ్యవసాయ అధికారులకు లంచాల రూపంలో ముట్ట చెప్పే సాంప్రదాయం విరమించుకుంటేనే రైతుల జీవితాలు బాగుపడతాయన్నారు. మాచర్ల పట్టణం మరియు పరిధిలోని పలు మండలాలలో జరుగుతున్న విత్తనాలు, పురుగుమందుల డీలర్ల వ్యవహారంపై పాలకులు దృష్టి సారించాలన్నారు. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకునే రైతులలో మూడొంతులు చదువురాని వారే ఉంటారని, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దంధాలకు పాల్పడుతున్న డీలర్లపై వ్యవసాయ అధికారులు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమించక తప్పదన్నారు.

# ఆగస్టు 01 నుండి ఆస్తులకు ఆటో మ్యూ టేషన్... కమిషనర్ పులి శ్రీనివాసులు..




గుంటూరు జులై 30 లక్ష్యం ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తులకు ఆటో మ్యూటేషన్ ని ఆగస్ట్ 1 నుండి రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ ఆగస్ట్ ఒకటి నుంచి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంతో రిజిస్టేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటి పన్ను, కుళాయి పన్నుపేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన అనంతరం, ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడుతుందని, ప్రస్తుతం అమలు చేయనున్నఆటో మ్యుటేషన్ విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని, ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని తెలిపారు.

## అనధికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంను సద్వినియోగం చేసుకోవాలీ ...కమిషనర్ పులి శ్రీనివాసులు




గుంటూరు జులై 30లక్ష్యం ప్రతినిది రాష్ట్ర ప్రభుత్వం అనధికార లే %-% అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించి జి.ఓ.ఎంఎస్.నెం.134, తేది 26-07-2025 సవరణ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ పథకంలో రాష్ట్రంలో జూన్ 30, 2025 వరకు వేసిన అనధికార లే అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంకు లైసెన్సు సర్వేయర్, ఇంజనీర్లు లేదా ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్లో ఉన్న స్థలం యొక్క ప్లాన్లు తయారు చేసుకొని, అపరాధ రుసుములో 50శాతం (లేదా కనిష్టం రూ.10వేలు) చెల్లించి, జూలై 26 నుండి 90 రోజుల లోపు (అక్టోబర్ 24లోపు) ఆన్లైన్లో %http://lrsdtcp.ap.gov.in%/ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పథకంలో 45 రోజులలోపు పూర్తీ రుసుం చెల్లించిన వారికి 10 శాతం, 45 నుండి 9 0 రోజుల్లో చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. గడువు అనంతరం క్రమబద్ధీకరించుకోని అనధికార లేఅవుట్లు/ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ అనుమతించబడవన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ శాఖ యొక్క నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్ లో నమోదు చేయబడతాయని, అటువంటి సైట్లలో ఏదైనా అమ్మకం/కొనుగోలు వంటి లావాదేవీలు అనుమతించబడవని స్పష్టం చేశారు. వివరాలకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక ఏసిపి వెంకటేశ్వరరావును సంప్రదించవచ్చని తెలిపారు.

## శేషగిరి కుటుంబానికి అండగా ఉంటాం

### యువ నాయకులు గౌతమ్ జూలకంటి





రెంటచింతల: జూలై 30 బుధవారం ( లక్ష్యం న్యూస్ )తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేసిన యోధుడు దివంగత నంబూరి శేషగిరిరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ జూలకంటి హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని పాలువాయి గేటు గ్రామంలో జరిగిన శేషగిరి దశదిన కర్మకాండ కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి, తనయుడు గౌతమ్ రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా శేషగిరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరి భార్య కృష్ణవేణి, కుమారుడు దత్తసాయి, కుమార్తె జోష్నాలను పరామర్శించి, ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ.. శేషగిరి అకాల మరణం పార్టీకి ఎవరు పూడ్చలేని లోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే తీసుకెళ్లారన్నారు. త్వరలో నేరుగా చంద్రబాబు నాయుడుతో భేటి ఏర్పాటు చేసి.., కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### 32వ వార్డు పర్యటనలో జిల్లా కలెక్టర్:: ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి జూలై 30 : పారిశుధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ దిశగా సేవలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం కార్పొరేటర్ కందుల నాగరాజుతో కలిసి 32వ వార్డులో పర్యటించిన ఆయన అక్కడి పరిస్థితులను గమనించారు. పారిశుధ్య నిర్వహణ తీరును, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. జీవీఎంసీ, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా వైద్యపరమైన పరీక్షలు చేయాలని, సంబంధిత మందులను పంపిణీ చేయాలని చెప్పారు. వీధులను, కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలను, ఇతర అంశాలను స్థానిక కార్పొరేటర్ నాగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జీవీఎంసీ, వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వీధి ఆహార వ్యాపారులు శుచి శుభ్రత పాటించాలి




తెనాలి జులై30(లక్ష్యం న్యూస్)వీధి ఆహార వ్యాపారులు శుచి శుభ్రతను పాటించాలని మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బుధవారం నెస్లే ఇండియా సంస్థ సహకారంతో స్థానిక అయితా నగర్ 40 వార్డు లోని కొత్తమాస్ తులసీదాస్ కమ్యూనిటీ హాల్ నందు వీధి ఆహార వ్యాపారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వీధి వ్యాపారులు ఆహార తయారీలో ఉపయోగించే పదార్థాలు కల్తీ కాకుండా నాణ్యత పాటించాలన్నారు. అల్పాహారం,స్నాక్స్,ఫాస్ట్ ఫుడ్ వ్యాపారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి. వాణి,డి శ్రీనివాసులు, వసీం అహ్మద్, ఎం ఆర్ మూర్తి, నారాయణ, కామేష్,బి.నరసింహులు, సిఎంఎం. విజయకుమారి పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైఎస్. జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి తో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గురువారెడ్డికి పదవి దక్కడంతో అయన జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు.

## మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ మరో కేసులో అరెస్ట్.





మాచర్ల బీ జూలై 30 బుధవారం (లక్ష్యం న్యూస్)గుంటూరు. జైలు నుంచి బుధవారం బెయిల్ పై విడుదలైన మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ కు వెంటనే మరో షాక్ తగిలింది. మరో కేసులో పల్నాడు జిల్లా పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు. పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎందుకు అరెస్టు చేస్తున్నారు. అని కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. కేసు గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## సౌత్ కొరియా ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ సిల్వర్ విజేతగా:: శివకోటి క్షేత్ర



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 30::సౌత్ కొరియాలో ఈనెల 21వ తేదీ నుంచి జరుగుతున్న 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో విశాఖ క్రీడాకారిని శివ కోటి క్షేత్ర సిల్వర్ మెడల్ సాధించారు. ఈమె నగరానికి చెందిన డి.దినేష్ తో కలిసి ఫెయిర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించారు. ఈమె గతంలో చైనాలో జరిగిన 19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో కూడా సిల్వర్ మెడల్ సాధించారు. ఇప్పుడు మరల తాజాగా సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. ఈమె తండ్రి డాక్టర్ ఎస్.మురళీకృష్ణ విశాఖలో ప్రముఖ హొమియో వైద్యులు. ఇప్పటివరకు ఈమె 15 జాతీయ మెడల్స్ తో సహా 49 వివిధ మెడల్స్ సాధించారు. విశాఖలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న ఈమె గత కొంత కాలంగా శివాజీ పార్క్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కోచ్ పి సత్యనారాయణ, కే.చిట్టిబాబుల పర్యవేక్షణలో స్కేటింగ్ శిక్షణ పొందుతున్నారు.

## శేషగిరిరావు పార్టీకి తీరని లోటు:- పంగులూరి. అంజయ్య

### శేషగిరిరావు చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ నేతలు




(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేసిన యోధుడు దివంగత నంబూరి శేషగిరిరావు కుంటుంబానికి టీడీపీ పార్టీ, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అండగా ఉంటారని అన్నారు. బుధవారం కారంపూడి పట్టణం లో శేషగిరి చిత్రపటానికి టీడీపీ నేతలు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంగులూరి. అంజయ్య మాట్లాడుతూ.. శేషగిరి అకాల మరణం పార్టీకి ఎవరు పూడ్చలేని లోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే తీసుకెళ్లారన్నారు. త్వరలో నేరుగా చంద్రబాబు నాయుడుతో భేటి ఏర్పాటు చేసి.. కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు అనీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం : గన్నవరపు శ్రీనివాసరెడ్డి

రెంటచింతల : జూలై 30 బుధవారం (లక్ష్యం న్యూస్) రైతు సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని పార్టీ సీనియర్ నాయకుడు గన్నవరపు శ్రీనివాసరెడ్డి (పాలువాయి) అన్నారు. బుధవారం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఆగస్టు 2న రైతన్నల ఖాతాలలో కేంద్రం నుండి రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి కిసాన్ పథకం ద్వారా రూ.5వేలు మొత్తం రు.7వేలు జమ చేసి అన్నదాత సుఖీభవ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడటం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఇప్పటికే హామీలలో మూడొంతులు పథకాలు అమలు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేరుస్తూ... అమరావతి రాజధాని, పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు పాలన పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు. మాచర్ల నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నట్లు తెలిపారు. కొద్దికాలంలోనే నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయన్నారు. వెనుకబడిన పల్నాడు లోని వెల్దుర్తి మండలంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న వరికపూడి శెల ప్రాజెక్టుతో ఆ ప్రాంతం సస్యశ్యామలం కానుందన్నారు.

### పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో 29వ వార్డులో

### ఖాళీ స్థలాలోని చెట్లు పీకి వేత.



చిలకలూరిపేట జులై 30 (లక్ష్యం న్యూస్)::నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 29వ వార్డులో ముమ్మరంగా ఖాళీ స్థలాల శుభ్రత కార్యక్రమం కొనసాగుతోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వార్డులోని పలు ఖాళీ స్థలాల్లో పిచ్చి చెట్లు ఏపుగా పెరిగిపోయి, ఇళ్లలోకి పాములు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల సమస్యను తక్షణమే పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, ఆయా ఖాళీ స్థలాలను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి స్వయంగా పర్యవేక్షిస్తూ, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయిస్తున్నారు."వర్షాల వల్ల ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగిపోయి పాముల బెడద పెరిగిందని స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ స్థలాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఈరోజు 29వ వార్డులో శుభ్రత కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నాం" అని బేరింగ్ మౌలాలి తెలిపారు.

ఈ చర్య పట్ల 29వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావుకు, బేరింగ్ మౌలాలికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ శుభ్రతా కార్యక్రమం ద్వారా పాముల బెడద తగ్గి, పరిసరాలు పరిశుభ్రంగా మారతాయన్నారు.

### మేజర్ కాలువ నీటిని విడుదల చేసిన

### డిసి చైర్మన్-4 పంగులూరి. అంజయ్య



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)ప్రతి చివరి ఎకరానికి నీరందిస్తామని డిసి చైర్మన్ -4 పంగులూరి. అంజయ్య అన్నారు. బుధవారం కారంపూడి మండలంలోని రామాపురం మేజర్ కు జలహారతి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పంగులూరి. అంజయ్య పెద్ద కాలువ నుండి రామాపురం మేజర్ కాలువ గుండా దిగువకు నీళ్ల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మేజర్ కాలువల పూడికలను తీశాము. గత ప్రభుత్వంలో ప్రజలకు చివరి ఎకరానికి నీరు అందక రైతులు ఎంత ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారధ్యంలో ప్రతి మేజర్ కాలువలను బాగు చేసి.. ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పీ4 కార్యక్రమంలో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి సంస్థ భాగస్వామ్యం



తెనాలిజులై30(లక్ష్యం న్యూస్)పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆయన నివాసంలో ఆత్మీయంగా కలిసి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 పేదరిక నిర్మాలని లక్ష్యంతో అమలు చేయనున్న కార్యక్రమైన పీ4లో భాగస్వామి కావలసిందిగా డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడిని చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం బుధవారం సాయంత్రం కొలకలూరులో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ను కలిసి ఈ ఏడాది ఆగస్టు 15న అమలుకానున్న పి4 కార్యక్రమంలో తమ తల్లిదండ్రుల పేరుతో స్థాపించిన వి.జి.కె. అండ్ వి.వి.ఎల్. ఫౌండేషన్ భాగస్వామి అవుతుందని డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి తన అంగీకారాన్ని, సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి తుమ్మల కిషోర్కుమార్ పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన తనయునికి జీవిత ఖైదు

## విధించిన కోర్టు.... సీఐ బి

## సుబ్బానాయుడు..



నాదెండ్ల, జులై 30( లక్ష్యం న్యూస్): స్తి ఇవ్వలేదని అక్కసుతో తండ్రిని దారుణంగా హతమార్చినట్లు నేరం రుజువు అవడంతో నిందితుడు నాదెండ్ల మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన గొట్టిపాటి కాంతారావుకు జీవిత ఖైదు రూ 10000 జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి నేతి సత్య శ్రీ బుధవారం తీర్పు వెలువరించారు. ఎస్సై పుల్లారావు తెలిపిన సమాచారం మేరకు మృతుడు రోశయ్యకు రెండు పెళ్లిళ్లు అయ్యాయి. రోశయ్య కు మూడు ఎకరాల పొలం ఉంది. మొదటి భార్య కుమారునికి ఒక ఎకరం రెండో కుమారుడైన నిందితుడు కాంతారావుకు ఒక ఎకరం పొలం పంచి ఇచ్చాడు. మిగిలిన ఎకరం పొలం తన కోసం ఉంచుకున్నాడు. దుర్వ్యసనాలకు లోనైన నిందితుడు కాంతారావు ఆ ఎకరం కూడా తన పేరున రాయమని మృతుడు రోశయ్యను వేధిస్తుండేవాడు. ఈ నేపథ్యంలో రోశయ్యను 2019 మే 26న బంధువుల శుభకార్యానికని మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని వెళ్లి నాదెండ్ల,ఎండుగుం పాలెం గ్రామాల మధ్య గల నక్క వాగు వద్ద తండ్రి రోశయ్య గొంతు కోసి దారుణంగా హతమార్చాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న చిలకలూరిపేట రూరల్ పోలీసులు సీఐ బి సుబ్బానాయుడు సూచనలతో ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువడంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది.

# నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ అనివార్యంగా ఇవ్వాలి

### టీటీడీ పాలక మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి



చిలకలూరిపేట జూలై 30 (లక్ష్యం న్యూస్): ఏపీ నాయి బ్రాహ్మణ జేఏసీ ప్రతినిదుల సభలో టిటిడి పాలకమండలి సభ్యులు ఎస్ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కులాలలో నాయి బ్రాహ్మణ కులం ఒకటని గతంలో కొంతమందికి ఎమ్మెల్సీ ఇచ్చి కూడా నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా చిన్నచూపు చూడటం జరిగిందని అనాది కాలంగా ఈ సమాజానికి సేవలు చేస్తున్న నాయీ బ్రాహ్మణులకు శాసన మండలిలో అవకాశం కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు

మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల వలన వైద్యం ఆధారంగా ఈ సమాజానికి సేవలు అందించిన చరిత్ర ఉందని వారి వృత్తి వలన ఆయుర్వేదం నాటు వైద్యం ద్వారా మానవులు ఆరోగ్యంగానూ సౌందర్యంగాను సేవలందించడంలో నాయి బ్రాహ్మణులు కీలకపాత్ర వహించారని నాయి బ్రాహ్మణులు తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో ప్రజలు అనాగరికతగా ఉండటం నేను స్వయంగా చూశానని కాబట్టి ఈ సమాజానికి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న రుచిదారులు ఎవరైనా ఉన్నారంటే వారు నాయీ బ్రాహ్మణులని హితువు పలికారు.

గుంటూరు స్థానిక యుటిఎఫ్ హాలులో మంగళవారం నాడు నాయీ బ్రాహ్మణుల రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ సాంబశివరావు (ఉ సా) ఐదవ వర్ధంతికి ఆయన్ని తలుచుకుంటూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కవి రచయిత సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ బీద వర్గాలలో బహుజన సిద్ధాంతాన్ని నెలకొల్పి సమన్యాయం కోసం సామాజిక న్యాయం కోసం పరితపించిన గొప్ప బహుజన మేధావి ఉసా అని కొనియాడారు ఆయన ఒక కులానికి చెందిన వాడు కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప బహుజన మానవతావాదని పేర్కొన్నారు కర్పూరి ఠాకూర్ అవార్డు గ్రహీత ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు దాటినప్పటికీ నాయీ బ్రాహ్మణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాయీ బ్రాహ్మణ సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఈ ఆధునిక యుగంలో కూడా నాయీ బ్రాహ్మణ వృత్తి దారులు కొన్ని ప్రాంతాలలో వివక్షతకు గురవుతూ ఆత్మాభిమానం దెబ్బతింటూ జీవితాలను వెల్లబోస్తున్న పరిస్థితులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాయీబ్రాహ్మణ ప్రతినిధుల సభలో సెలూన్ రంగంలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించి నాయీబ్రాహ్మణుల పుట్టగొడుతున్న దృష్ట్యా క్షవరవృత్తిదారులకు పేటెంట్ హక్కు కల్పించాలని నాయీ బ్రాహ్మణ పై దాడులు అధికమవుతున్న దృష్ట్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని నాయి బ్రాహ్మణులకు శాసనమండలలో స్థానం కల్పించాలని బార్బర్ షాపు ఆధునీకరణకు 50 శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చి నాయి బ్రాహ్మణ సర్టిఫికెట్ ఉన్న వారు మాత్రమే సెలూన్ పెట్టుకునే విధంగా జీవో తేవాలని మూడు ప్రాంతాలలో మూడు సంగీత పాఠశాలలో ఏర్పాటు చేయాలని దేవాలయాల్లో పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుకు రాజధాని ఏరియాలో ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

6 నెలల వ్యవధిలో నాయి బ్రాహ్మణ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా సంఘీయులను సమాయత్తం చేసి హక్కులకు సాధన కోసం ఉద్యమ బాట పట్టాలని సమావేశం తీర్మానించింది. ఏపీ నాయీబ్రాహ్మణ జేఏసీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా తాటికొండ నరసింహారావుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొర్నేపాటి నరేష్ ఉత్తరాంధ్ర కార్యదర్శి గోల్కొండ కరుణాకర్ రాయలసీమ కార్యదర్శిగా ఆర్కే హరిప్రసాద్ జెఏసి రాష్ట్ర మహిళా కన్వీనర్ గా కె రాధాదేవిగౌరవ సలహాదారులుగా గుంటూరు లక్ష్మీ నరసయ్య గా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయటమైనది ఈ కమిటీ ఎంపిక లొ పివి రమణయ్య కీలకంగా వ్యవహరించి మిగిలిన కమిటీ సభ్యులను అధ్యక్ష కార్యదర్శులు తదుపరి ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందని తెలిపారు. ఈ సభలో పాల్గొనే ప్రసంగించిన వారిలో నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ కరుణాకర్ నూజివీడు సుబ్బారావు బహుజన మహాసభ కేంద్ర కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ సాధు మాల్యాద్రి జనసేన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాస్ రావు జేఏసీ రాష్ట్ర నాయకులు కొణిజేటి కొండలరావు నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పివి రమణయ్య బీసీ బహుజన ఫ్రంటు మహిళా నాయకురాలు వి విజయలక్ష్మి కె జయసుధ ఆర్ పి ఐ కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య

ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర రాయలసీమ నుంచి అనేకమంది నాయి బ్రాహ్మణ బీసీ బహు జన ప్రతినిధులు ప్రముఖులు వున్నారు.

# 'మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం - దోపిడీని అంతం చేయండి"



మంగళగిరి జూలై 30(లక్ష్యం న్యూస్)అమరావతి జూలై 30, 2025: ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తన కార్యాలయంలో "మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం – దోపిడీని అంతం చేయండి" అనే నినాదంతో కూడిన పోస్టర్ను ఆవిష్కరించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్ కు పాల్పడే వారి పట్ల ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛను, హక్కులను, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూలై 30వ తేదీని "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా" జరుపుకుంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు.మానవ అక్రమ రవాణా బాధితుల హక్కుల పరిరక్షణ కొరకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నందు ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం వారి భద్రతే ప్రధాన అంశంగా పనిచేస్తూ, చట్టాలను కఠినంగా అమలు చేస్తూ, అక్రమ రవాణాదారులకు మరియు వారికి సహకరించే వారికి కఠిన శిక్షలు పడేలా చేయడం ద్వారా వారి నెట్-వర్క్ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలు మరియు బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని మరియు అక్రమ రవాణా నిర్వహించే వారిని జవాబుదారీ చేయడం, అక్రమ రవాణా బాధితులకు రక్షణ మరియు నష్టపరిహారం, పునరావాసంతో పాటుగా వారికి తగన న్యాయం అందించేందుకు మనమందరం కలసికట్టుగా కృషి చేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ యంత్రాంగానికి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

ఇటీవల గుంటూరు జిల్లా పరిధిలో పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నం. 169/2020కు సంబంధించిన మానవ అక్రమ రవాణా కేసులో ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు మరియు 10 వేల రూపాయల జరిమానా విధించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లా, ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో "హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్" కేసులో ముద్దాయికి న్యాయస్థానం 7 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నంబర్కు ఫోన్ చేయడం ద్వారా లేదా "శక్తి యాప్" లో "ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్" ప్రెస్ చేయడం ద్వారా లేదా శక్తి %ఔష్ఘ్రూరాజూజూ% నంబర్ 79934 85111 డయల్ చేయడం ద్వారా తెలియాజేయల్సిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సెల్స్ మహిళా పోలీస్ స్టేషన్ %ూను% ఆధర్యంలో నడుస్తున్నాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూణఊ (ాడూ%) శ్రీ ఎన్. మధుసూదన రెడ్డి %ఖ్రూ, ×ఊాూఖ్రూ% మరియు ఇంచార్జ్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ శ్రీమతి బి. రాజకుమారి %ఖ్రూ%, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ %్రూ, చీ%. శ్రీదేవిరావు %ఖ్రూ%, తదితరులు పాల్గొన్నారు.

జారీచేసినవారు: రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ వారి కార్యాలయం, మంగళగిరి.

# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు.. కొన్ని

# గంటల్లోనే రేట్లు తారుమారు.. తులంపై ఎంత పెరిగిందో తెలుసా?



రానున్న రోజుల్లో పండలల సీజన్ మొదలవుతుంది. ఇప్పుడు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో బంగారం ప్రియులు కొనుగోళ్ల విషయంలో ఆలోచనలో పడిపోయారు. ప్రస్తుతం మాత్రం తులం బంగారంపై భారీగా పెరిగింది...

బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితో మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది. ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది.: బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితో మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది. ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది.ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి. మార్కెట్లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి.

తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి. మార్కెట్లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి.

పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. మున్ముందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది.

పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. మున్ముందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది.

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

గురువారం 31 జూలై 2025

## అమరావతి క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ రంగ ప్రవేశం..?

# సింగపూర్‌లో నాంది..?!






**అమరావతి, జూలై 30 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** అమరావతి క్వాంటమ్ వ్యాలీ కోసం ఇప్పటికే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ, వంటి దిగ్గజాలు జట్టుగా చేరి బలమైన పునాదులు వేయగా, ఇటీవలే బెంగళూరుకు చెందిన క్యూపీఐ ఏఐ సైతం అమరావతికి వచ్చి చంద్రబాబుతో సమాలోచనలు చేసి ఆసక్తి చూపింది. ఏ టెక్ దిగ్గజం అయినా వచ్చే కొత్త టెక్నాలజీ అందుకోక పోతే, పోటీపడకపోతే.. చరిత్రలో కలిసిపోతాయి. క్వాంటం వ్యాలీలో ఇప్పుడు దిగ్గజాలు ఒక్కొక్కటి దిగనున్నాయి పోటీపడడానికి. అవి రాకతప్పని పరిస్థితిని చంద్రబాబు రాజేశారు అనడం సముచితం. ఆ క్రమంలో.. తాజాగా, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించడంతో, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి మరో గ్లోబల్ పోటీదారుని ఆకర్షించే అవకాశం దొరికింది. మైక్రోసాఫ్ట్ ఎంట్రీ అంటే.. ఏపీలో ఏఐ భవిష్యత్తుకు ఒక కొత్త అడుగు పడినట్టే!

**మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్లో లోకేష్ అధ్యయనం!**

మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లోని ఏఐ గోస్ట్ స్టోర్ గ్యాలరీల్లో మంత్రి లోకేష్ బృందం ఆశ్చర్యకరమైన విషయాలు చూశారు. ఆరోగ్య సంరక్షణ నుండి తయారీ వరకు, ఫైనాన్స్ నుండి వినియోగదారుల రంగాల వరకు %ూ×% ఎలా విప్లవాత్మక మార్పులు తెస్తుందో ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా, ఐబీఎం, మైక్రోసాఫ్ట్ కోపీలాట్ జోన్‌లో అజ్యూరీ ఆధారిత పరిష్కారాలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో నిశితంగా గమనించారు. ఈ వినూత్న టెక్నాలజీలు వ్యాపారులకు, వినియోగదారులకు, ప్రేక్షకులకు ఎలా చేరువవుతాయో తెలుసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలు, నవకల్పనల వర్క్‌షాప్‌లు, ప్రాక్టికల్ ల్యాబ్‌లు – ఇలా ప్రతి కోణాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకున్నారు.

మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సీటీఓ మార్క్ సౌజా, సెలా హెడ్ జాస్మిన్ బేగంతో జరిగిన కీలక భేటీలో మంత్రి లోకేష్ ఆసక్తికర ప్రతిపాదనలు చేశారు. జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని, సమన్వయం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ జోన్ లేదా టెక్నాలజీ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగు వారి ఫిజిక్స్, లెక్కల, టెక్ సామర్థ్యాన్ని సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌లో అజ్యూరీ ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్ కోపిలాట్ టెక్నాలజీలతో సంబంధించి 2026లో ప్రపంచ స్థాయి హ్యాకథాన్‌ను నిర్వహించాలని సూచించారు. దీనికి అవసరమైన అన్ని రకాల మద్దతు, సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్ వంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలలో ఏపీ టాలెంట్ పూల్‌ను స్కిల్ ట్రాన్స్ఫర్మేషన్ కోసం మైక్రోసాఫ్ట్‌తో భాగస్వామ్యం కోరారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ కూడా అమరావతి క్వాంటం వ్యాలీకి రాబోతున్నది అని వచ్చిన సమాచారానికి ఈ సందర్భన బలంచేకూరుస్తోంది.

## క్యాపిటాల్యాండ్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ

**రూ.400కోట్లతో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుకు సుముఖత**



**సింగపూర్, జూలై 30 :** క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టిమెంట్స్ (సీఎల్ఐ) సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సీఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటీ/సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని కోరారు. క్యాపిటా ల్యాండ్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలిసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్... శ్రీ సిటీ సమీపంలో 400 కోట్ల రూపాయల పెట్టుబడితో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను స్థాపించాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా దాదాపు 5వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. జి.ఓ.ఎం.ఎస్.నం. 39, తేదీ. 25-03-2025లో పేర్కొన్న ప్రతిపాదిత భూసేకరణ నుండి మొత్తం 110 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తమ భూమిని మినహాయించాలని కోరారు. ఏపీఐఐసీ ద్వారా శ్రీ సిటీకి కేటాయింపు కోసం కొల్లాడం గ్రామంలో భూసేకరణకు ఇచ్చిన ప్రకటనలో సర్వే నంబర్లు 3 నుండి 153 వరకు తమ సంస్థ భూములు ఉన్నాయని తెలిపారు. ఏపీఐఐసీ అధికారులతో మాట్లాడి క్యాపిటాల్యాండ్ సమస్యను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ బుక్స్ అందజేస్తున్న జంగాల సాంబశివరావు





**మంగళగిరి జూలై 30(లక్ష్యం న్యూస్) :** తాడేపల్లిలో వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ డీఎస్ఎన్ శర్మ 5వ వర్ధంతి సభ బుధవారం మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ఆధ్వ ర్యంలో మారుతి ఫౌండేషన్ కార్యాలయంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మంగళగిరి సిటీ న్యూస్ చీఫ్ ఎడిటర్ కొలికపూడి రూపస్,రోటరీ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తిడాక్టర్ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పాల్గొని డిఎస్ఎన్ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలికపూడి రూపస్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ శర్మను గుర్తుపెట్టుకోవడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ డీఎస్ఎన్ శర్మ వర్ధంతి సందర్భంగా ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ఐదుగురు వైద్య విద్యార్థులకు సుమారు రూ.50,000/- వేల రూ... విలువ గల టెస్ట్ బుక్స్,ఇవ్వడం అభినందనీయమని అన్నారు. అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు డాక్టర్ శర్మను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

కంచర్ల కాశయ్య మాట్లాడుతూ మారుతి ఫౌండేషన్ ద్వారా జంగాల సాంబశివరావు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. జంగాల సాంబశివరావు వైద్య విద్యార్థులకు ఉచితంగా ఎంబిబిఎస్ రెండోవ సంవత్సరంచదివే విద్యార్థులకు టెస్ట్ బుక్స్ ఇవ్వడం అభినందనియమని అన్నారు.మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో ప్రజా వైద్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శర్మ కొవిడ్ సమయంలో ప్రజాసేవలోనే చనిపోయారని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మారుతి ఫౌండేషన్ద్వారా ఎంబీబీఎస్ చదువుతున్న వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ బుక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. నేడు ఎంటీఎంసీ పరిధిలోని నిరుపేద వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ బుక్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి ఫౌండేషన్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## మంగళగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కులు అందజేసిన స్థానిక నాయకులు**



**మంగళగిరి జూలై 30(లక్ష్యం న్యూస్) :** మంగళగిరి టౌన్: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నల్లమోలు శివనాగేశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 31,278 విలువైన చెక్కును, టిప్పర్లబజార్‌కు చెందిన భవాని సరస్వతికి రూ. 1,23,478 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసా పద్మ, షేక్ రియాజ్, గంజి చంద్రశేఖర్, గుంటి నాగరాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివ శేషగిరి రావు, ఆకురాతి నాగేంద్ర, షేక్ నజీర్, షేక్ అన్వార్, షేక్ ఫిరోజ్, జనసేన నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**చిలకలూరిపేట జులై 30( లక్ష్యం న్యూస్ ) :** గణపవరం గ్రామం లో జనసేన కు చెందిన 20 కుటుంబాలు మంగళవారం మాజీ మంత్రి విడదల రజిని సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

గణపవరం గ్రామానికి చెందిన పసుపులేటి సాయి, కామిరెడ్డి గోపీనాథ్, ఆవుల ఫణీంద్ర, నరేంద్ర, షేక్ రషీద్, శివ, ఆవుల దేవ, శ్రీనివాసరావు, కరిముల్లా, షేక్ హబీబుల్లా, ముజీబ్, షేక్ జాన్ సైదా , షేక్ అమీర్ తో పాటు మరికొందరు జనసేనను వీడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని సాదరంగా వారిని పార్టీ లోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వలేటి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, షేక్ ఆదంవలి, పిల్లి సాగర్ బాబు, నాలుగోవార్డు ఇన్చార్జి కాటా వెంకటేశ్వర్లు, లిఫ్ట్ ఇరిగేషన్ మాజీ చైర్మన్ బొప్పుడి రామారావు ,ఆముదాలపల్లి అంజి మరియు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సమాజం పై అవగాహన కలిగి ఉండాలి

**కంచరపాలెం సీఐ కె రవి కుమార్**




**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 30 :** విద్యార్థి దశ నుండే సమాజంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కంచరపాలెం సీఐ కె రవి కుమార్ అన్నారు. ఈమేరకు జ్ఞానాపురం వద్ద నున్న సెయింట్ జోసెఫ్స్ బాలికల పాఠశాల మరియు సేక్రెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిల్లల అక్రమ రవాణా, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ మాట్లాడారు..చిన్న వయసులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయన్నారు. యుక్త వయస్సులో ఏది మంచి, ఏది చెడు అని అర్థం చేసుకునే పరిణతి ఉండదని హానికరమైన కంటెంట్ నుండి తమను తాము రక్షించుకునే పరిజ్ఞానం కూడా వారికి ఉండదు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు మానసిక ఆరోగ్య సమస్యలకు, అనారోగ్యకరమైన శరీర సౌందర్య భావనలకు సులభంగా లోనవుతారని గుర్తు చేసారు.తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై అవగాహన కల్పించాలని తెలియని వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోవద్దని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తెలియజేయాలని నేర్పించాలన్నారు. అదేవిధంగా పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై పరిమితులు విధించడంతోపాటుగా తల్లిదండ్రులు పిల్లలతో సంభాషించి, వారి సమస్యలను అర్థం చేసుకోవాలని పిల్లలు సోషల్ మీడియాలో ఏమి చూస్తున్నారో, ఏమి చేస్తున్నారో గమనిస్తూ నిరంతరం వారిని పరిశీలిస్తూ వుండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు ప్రజలకు ఏ విధంగా సహాయపడు తున్నారు, నేర విచారణలో పోలీసుల పాత్ర, ప్రజల నుంచి పిటిషన్ ఏ విధంగా తీసుకుంటున్నారు, పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ ఐ అజయ్, అరుణా ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య వాచస్పతి అవార్డు అందుకున్న కొసనం నాగ శ్యామలరావు



**మంగళగిరి జూలై 30(నేటి తెలుగు పత్రిక ప్రతినిధి) :** ధ్యాన యోగ సాధన సామాజిక సేవ రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశేష కృషిచేసిన డాక్టర్ కొసనం కోట నాగశ్యామలరావు కు విద్య వాచస్పతి అవార్డు ఈనెల 27వ తేదీన ఢిల్లీలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ హిందీ విద్యాపీఠ్ యూనివర్సిటీ (మధుర ఉత్తర ప్రదేశ్) న్యూఢిల్లీలో జరిగిన విద్య వాచస్పతి అవార్డును అందుకున్నట్లుగా కొసనం కోట నాగశ్యామలరావు తెలిపారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆయన కార్యాలయంలో నాగ శ్యామలరావు మాట్లాడుతూ ఈ అవార్డును రాణి లక్ష్మీ బాయి కేంద్ర వ్యవసాయ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సర్ డాక్టర్ అరవింద్ కుమార్ నాగ శ్యామలరావు ను శాలువాతో సత్కరించినట్లు, గోల్డ్ మెడల్ ను, ప్రశంసా పత్రమును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత యోగ, ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు శ్యామలరావు తెలిపారు. నాగ శ్యామలరావు మంగళగిరిలో సీకే జూనియర్ కళాశాలలో 34 సంవత్సరాల పాటు లెక్చరర్ గా పనిచేశారు. 2019 జులైలో ఉద్యోగ విరమణ చేసిన తరువాత జీవితాన్ని సామాజిక సేవలకి అంకితం చేశారు. దీనితో 2025 మే మూడవ తేదీన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసిందని ఆయన తెలిపారు. అవార్డు అందుకున్న శ్యామలరావును మంగళగిరి పట్టణంలోని ప్రముఖులు, అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు అభినందించినట్లుగా ఆయన తెలియజేశారు.

## తాడేపల్లి పట్టణంలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు జన్మదిన వేడుకలు...



**మంగళగిరి జూలై 30(లక్ష్యం న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమి రెడ్డి విచ్చేసి డేవిడ్ రాజు ని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ వివిధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO